




# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక




సంపుటి :03 సంచిక:343 పేజీలు :04 ధర :03/- శుక్రవారం 06 డిశంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974

## గణిత ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**భీమదేవరపల్లి జోర్దార్ విలేఖరి**

భీమదేవరపల్లి మండల వనరుల కేంద్రంలో టీఎంఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో పఠనాసక్తి, విషయ నైపుణ్యం, తార్కిక చింతన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్టును మండల నోడల్ అధికారి శ్రీమతి సునీత రాణి ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థులు గణితాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి ప్రాక్టీస్ చేస్తే సులభంగా వస్తుంది అని తెలిపారు . ఈ టెస్టులు విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టి ఫైనల్ పరీక్షలో ఆత్మవిశ్వాసాన్ని నింపి మంచి ఫలితాన్ని సాధిస్తాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి ప్రతిభావంతులైన సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.





ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు అరటిపండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిఎమ్ఎఫ్ మండల అధ్యక్షులు కె ఎల్లయ్య , ప్రధాన కార్యదర్శి రవీందర్ తో పాటు మండలంలోని అన్ని పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేయూ పరీక్షల విభాగం కంట్రోలర్ చారీ తొలగింపు...

**ఐసెట్ కుంభకోణంలో పాత్రధారిగా గతంలో ఫిర్యాదులు....**

**29 లక్షలు తన స్వంత అకౌంట్లోకి మార్చుకున్నారని ఆరోపణలు....**

**కంట్రోలర్ గా ప్రో. కట్ల రాజేందర్....**

**(హనుమకొండ జోర్దార్ రావుల రాజేశం)**



కాకతీయ యూనివర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ గా కామర్స్ విభాగం ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ను నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు కంట్రోలర్ గా వున్న అదే విభాగానికి చెందిన ప్రో. నరసింహా చారీ పై ఇటీవల ఐసెట్ కుంభకోణానికి సంబంధించిన ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఐసెట్ పరీక్షల నిర్వహణ, కాన్ఫిడెన్షియల్ పేరు మీద ఏకంగా 29 లక్షలు తన వ్యక్తిగత ఖాతాలోకి ఐసెట్ అకౌంట్ నుండి మార్చుకున్నట్టు అకౌంట్ స్టేట్మెంట్ కూడా బయటకు రావడంతో కేయూ అధికారులు అలెర్ట్ అయినట్టు తెలుస్తోంది. ఇటీవల పాత డేట్ లతో కొన్ని బిల్లులు, అప్రోవల్స్ మీద కూడా సంతకాల కోసం ప్రయత్నాలు జరిపినట్లు సమాచారం. ఈ అభియోగాలపై కేయూ వీసీ, రిజిస్ట్రార్ లతో బాటు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రో. బాల కిష్టా రెడ్డికి కూడా గతంలో విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలో ప్రో. చారీని పరీక్షల విభాగం కంట్రోలర్ పదవీ నుండి తొలగించడం యూనివర్సిటీలో చర్చనీయాంశం అయింది.

**కంట్రోలర్ గా ప్రో. కట్ల రాజేందర్....**

కేయూ పరీక్షల విభాగం కంట్రోలర్ నియామకం కాబడిన కామర్స్ విభాగం ప్రో. కట్ల రాజేందర్ గతంలో కాన్ఫిడెన్షియల్ పరీక్షల విభాగంలో అడిషనల్ కంట్రోలర్ గా పని చేసారు. కామర్స్ విభాగం హెడ్ గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా గతంలో పని చేశారు. కేయూ కామర్స్ కాలేజీ తో బాటు ఖమ్మంలోని పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ గా కూడా గతంలో పని చేసారు. ప్రో. రాజేందర్ పలువురు ప్రొఫెసర్లు ఈ నేపథ్యంలో అభినందించారు.

## విద్యుత్ సబ్ సబ్ ఇంజనీర్ కి రిప్రజెంటేషన్

**మొగుళ్ల పల్లి.జోర్దర్ విలేఖరి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా హి మొగుళ్లపల్లి మండల, టీజీ ఎన్ పి డి సి ఎల్, కార్యాలయంలో గురువారం రోజున, సబ్ ఇంజనీర్ కు రిప్రజెంటేషన్ అందజేస్తూ రైతులు గిరబోయిన రాజ కొమురు, చర్లపల్లి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ ఎల్లారెడ్డి పల్లెలో ఎస్, ఎస్, 1,100 కేయూ ట్రాన్స్ఫారము నుంచి శ్రీ పేజ్ కు వచ్చే దారిలో వ్యవసాయ బావి వద్ద సర్వీస్ నెంబర్,145,ఏజీయల్ కలెక్షన్ పోల్, ఉన్నది కావున 2023 అధిక వర్షాలతో బావి కూలిపోయినది పోల్ కూలిపోయే ప్రమాదం ఉంది సంబంధిత అధికారులను కలిసి



సంప్రదించిన చరవాహిణి ద్వారాసమాచారం ఇచ్చిన మా పోల్ వర్కు ఎప్పుడు అడిగిన స్పందించడం లేదు. ప్రైవేట్ కాంట్రాక్టర్ సంప్రదించండి, మాకు డబ్బులు పెట్టే సోమత లేదు ట్రాన్స్ఫర్, అయినఏఈ, ప్రమోద్,కు సమాచారం అందించిన విద్యుత్ అధికారులు స్పందించలేదు, పోల్ డ్యామేజ్ వలన ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఆ పోల్ వర్క్ చేయగలరని వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు కార్యక్రమంలో గిరవేన శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి నాగరాజు ఎన్నిక

**జమ్మికుంట జోర్దార్ విలేఖరి**

నువ్వా నేనా అన్నట్టుగా హోరాహోరీగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి నేతగా ఎంతోమంది విద్యార్థుల సమస్యల పట్ల కొట్లాడి పరిష్కరింపజేసిన నన్ను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో సైతం నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ ఎన్నికలలో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యువతకు కాంగ్రెస్ పార్టీ

ఎన్ ఎస్ యూ ఐ నాయకులకు కార్యకర్తలకు వివిధ కుల సంఘాల పెద్దలకు విద్యార్థి సంఘాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నికతో తనకు ఉన్న బాధ్యత మరింత పెరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో యువతకు పెద్దపీట వేస్తుందని యువతి యువకుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తానని ఎవరికి ఏ



అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో,విజయవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు.

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు.**

**జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఆదేశాల మేరకు, గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో 25 మంది అర్హులైన మగవారికి కోత, కుట్టు, లేని ( ఎన్ ఎస్ వి) పద్ధతిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా చేసినట్లు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, చందు, తెలిపారు.

వావిలాల, ఇల్లంతకుంట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు, ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి ఆపరేషన్లు చేశామని, ఆపరేషన్ల అనంతరం తీసుకోవలసిన



జాగ్రత్తల కోసం వివరించామని, ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్యాం కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచిని పరామర్శించిన చర్లపల్లి

**జోర్దార్ భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గురువారం రోజున, మొగుళ్లపల్లి మండల మాజీ సర్పంచ్ రాజకీయ విశ్లేషకుడు బత్తిని శ్రీహరి గౌడ్ వరంగల్ ఆస్పత్రిలో ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని డిశ్చార్జ్ అయిఇంటికి వచ్చిన బత్తిని శ్రీహరి గౌడ్, ను ఆరోగ్య తెలుసుకున్న ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ పరామర్శించారు ఈ కార్యక్రమంలో పర్లపల్లి మాజీ సర్పంచ్ దొమ్మటి ఓదెలు చిలుక మారి నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## స్కూలు బస్సు క్లీనర్ అదృశ్యం

**జవహర్ నగర్, డిసెంబర్ 5( జోర్ధార్ ప్రతినిధి )**

ఇంటి నుంచి బయటకు వెళ్ళిన స్కూలు బస్సు క్లీనర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీనగర్ మార్వాడీలేన్లో చోటుచేసుకుంది. ఎన్వైచ్వ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్నగర్ కార్పొరేషన్ మార్వాడీలేన్లో కొప్పుల లోకేష్, భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. అతని చిన్నకుమారుడు కొప్పుల రక్షిత్(19) ఓ స్కూలు బస్సులో క్లీనర్గా పనిచేస్తున్నాడు. ఈ నెల 4న తన సెల్ఫోను ఇంట్లోనే పెట్టి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో రక్షిత్ ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు



చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దివ్యాంగులను ప్రోత్సహించాలి

**మండల విద్యాశాఖ అధికారి ఈసారిరవీందర్**

(జోర్దార్ ప్రతినిధి హాసన్ పర్తి)

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్నిపురస్కరించుకొని మండల కేంద్రంలోని పీఎం శ్రీజిల్లాపరిషత్ హైస్కూల్ నందుప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండలవిద్యాశాఖ అధికారి ఈసారి రవీందర్ పాల్గొనిమాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ , రవాణా బత్యం ,అలవెన్స్ లను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా కో-ఆర్డినేషన్ మెంబర్ బిల్ల మహేందర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడకుండా ఉండాలన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ ,వాసుదేవ రెడ్డి, రాములు, వీరాస్వామి, మమత సిఆర్పిలు రమేష్, నాగరాజు, రజని, రాజకుమార్ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, భార్గవి, శ్రవణ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# హామీలను అమలు చేయని చేతగాని ప్రభుత్వం.

**ఎవడబ్బ సొమ్మని విజయోత్సవాల పేరుతో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది.**

**ఏం సి పి ఐ ( యు) నాయకుల డిమాండ్.**

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:



ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీని తిట్టి, కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేని ప్రభుత్వం, విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయలను ప్రజాధనాన్ని ఎవడబ్బ సొమ్మని ఖర్చు చేస్తుందని ఎం సి పి ఐ యు మంచిర్యాల జిల్లా కార్యదర్శి, సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, లు తీవ్రంగా విమర్శించారు.

గురువారం స్థానిక ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించి అనంతరం మాట్లాడారు,

గత ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని, నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తామని, అమలు కాని వాగ్దానాలు, 6 గ్యారంటీలను ప్రచారం చేసుకొని అధికారంలోకి వచ్చిన 3 నెలలో అమలు చేస్తామని చెప్పి ఏడాది గడిచిన, ఏ ఒక్క వాగ్దానం సంపూర్ణంగా అమలు చేయకుండా మొదటి వార్షికోత్సవ విజయోత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాదిలోనే అంతకంటే ఎక్కువ వ్యతిరేకత మూటగట్టుకున్నారని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే వరకు ప్రజాప్రతినిధుల వేతనాలు, దుబారా ఖర్చులు, ప్రచార అంగు ఆర్భాటాలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ, అడవుల్లో అన్నల వేట పేరుతో సాధారణ జనజీవనం అతలాకుతలం చేస్తున్నారని,పోలీసుల కుంబింగ్ తక్షణమే నిలిపివేసి, బూటకపు ఎన్కౌంటర్ల స్వస్తి పలకాలని,

ఇవన్నీ వెంటనే అమలు చేయాలని, లేనియెడల ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పేట లో అంతర్ జిల్లాకు చెందిన దొంగ అరెస్ట్

సూర్యాపేట డిసెంబర్ 06 జోర్ధార్ ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గురువారం రోజు ఉదయాన్నే అనుమానస్పదంగా తిరుగుతున్న జనగామ జిల్లా కు చెందిన శీలంచెట్టి వెంకటరమణ అనే 52 సంవత్సరాల వ్యక్తిని సూర్యాపేట పట్టణ సిఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇతనిని తనిఖీ చేసి విచారించగా చాలా దొంగతనాలకు పాల్పడి, చాలా కేసుల్లో జైలుకు వెళ్లినట్లు గుర్తించడం జరిగినది. 2021, 2022 సంవత్సరాలలో సూర్యాపేట పట్టణము లో 2 దొంగతనాలు మరియు సూర్యాపేట రూరల్ ప్రాంతంలో ఒక దొంగతనాలకు పాల్పడ్డాడు. విచారణలో భాగంగా నింధితుడు జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద మరియు హైటెక్ కాలనీ నందు దొంగతనాలకు పాల్పడి బంగారం దొంగిలిచినట్లు ఒప్పుకున్నాడు. దీనిపై అక్టోబర్ 28, 2022 సంవత్సరం నాడు హైటెక్ కాలనీకి చెందిన బొబ్బల రాములు అనే వ్యక్తి సూర్యాపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ ఫిర్యాదు 388/2022 ప్రకారం దొంగతనం కేసు నమోధు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఈ కేసులో నిందితున్ని అరెస్ట్ చేయడం జరిగినది. అరెస్ట్ చేయబడిన నింధితునిపై విజయవాడ లో హిస్టరీ షీట్స్ ఉన్నట్లు గుర్తించాము. ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగినది.

నిందితుడు నుండి సూర్యాపేట పట్టణ పోలీసులు 15. 20 లక్షల విలువ గల 19 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది. కేసు విచారణ పర్యవేక్షణ చేసిన సూర్యాపేట సబ్ డివిజన్ డి ఎస్పి రవి ఈ కేసు చేధన లో బాగా పనిచేసిన ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్ ఐ ఏడుకొండలు, మరియు టెక్నికల్ టీం సిబ్బంది కర్నాకర్, కృష్ణ, సైదులు, శివ, మధు లను, జిల్లా పోలీసు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ సిబ్బంది సుధాకర్, రవి లను, మరియు పోలీసు స్టేషన్ సిబ్బందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అభినందించి రివార్డ్స్ అందించారు అని అదనపు ఎస్పి విలేకరుల సమావేశంలో తెలిపారు.





# డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి**

పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి:

డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా పై బహిరంగ విచారణ చేస్తున్నామని, దీనిలో ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు ప్రజాప్రతినిధులు ఇతర కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ తమాషా ఖరారు చేసేందుకు డెడికేటడ్ బీసీ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డిసెంబర్ 7 న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతుల పై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్షులను సంబంధిత విషయాలను కోరుకుంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొన్న విషయంలో సమర్పణలు అభ్యర్థనలు సలహాలు కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిజెఎఫ్ పెద్దపెల్లి జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేడు జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ... జర్నలిజంలో చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అనే వివక్షకు తావివ్వకుండా అక్రిడేషన్ నాన్ అక్రిడేషన్ అనేటువంటి వ్యత్యాసం లేకుండా అందరూ కూడా సమానమే అనేటువంటి వ్యవస్థ కొరకు డి జే ఎఫ్ పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు రావలసిన అన్ని ప్రయోజనాలను వర్తింపచేయాలని డి జె ఎఫ్ తరఫున అలుపెరుగని పోరాటం చేస్తున్నామని తెలిపారు. సామాన్య ప్రజలకు సైతం డి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ తరఫున న్యాయం జరిగేంత వరకు వారి తరఫున పోరాడుతామని డిజె ప్రెస్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం అదేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోలా శ్రీనివాస్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లయ్య మహర్షి, సింగరయ్య జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేట్ కన్వీనర్, జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి రాజు, మాతంగి శివరాజ్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, పోలుదాసరి రజిత మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రథమ నవలా' పురస్కారాల పోటీ ఫలితాలు

అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రథమ నవలా పురస్కారాల పోటీల ఫలితాలను ట్రస్ట్ కార్యదర్శి డి.స్వప్న గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 సంవత్సరంలో అంపశయ్య నవీన్ అర్ధాంగి అనసూయ మరణించిన కారణంగా ఆ సంవత్సరం నవలా పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేయలేదని తెలిపారు. అందుకే గత సంవత్సరం, ఈ సంవత్సరం నవలా పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. 2023 సంవత్సరానికి 'త్రికాల' నవలకు మొదటి బహుమతి (రచయిత సంధ్యా విప్లవ్ , హైదరాబాద్) 'పిడికెడు మట్టి' నవలకు ద్వితీయ బహుమతి (రచయిత బండారు శంకర్, నల్గొండ), 2024 సంవత్సరానికి 'అనామకుడు' నవలకు మొదటి బహుమతి (రచయిత కటుకోజ్వల మనోహర చారి కోరుట్ల, జగిత్యాల జిల్లా), 'మేకలబండ' నవలకు ద్వితీయ బహుమతి (రచయిత ఆర్. సి. కృష్ణస్వామి రాజు, తిరుపతి) లకు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ పురస్కారాలను డిసెంబర్ 24 అంపశయ్య నవీన్ జన్మదినోత్సవం సందర్భంగా హన్మకొండలో ప్రదానం చేయనున్నట్లు ఆమె తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

**ఎమ్మెల్యే కూనంనేని**

భద్రాద్రి జోర్ధార్ ప్రతినిధి..



జిల్లాలోని ఏరియా ఆసుపత్రిలో ఈరోజు ఉదయం స్థానిక ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు నత్తనడకన సాగుతుందని, రికార్డుల నిర్వహణపై అసంతృప్తి అసహనం వ్యక్తపరిచారు. ఆసుపత్రి యాజమాన్యం పనితీరు మార్చుకోవాలని, హెచ్చరించారు.ఎమ్మెల్యే కూనంనేని రాకతో అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు పునరువృతం కారాదని యాజమాన్యానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. సిబ్బంది పేషంట్ల పట్ల,నిర్లక్ష్యం వహిస్తున్నారని, అనేక ఫిర్యాదులు నేపథ్యంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేసారు.

కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ హమాలీలకు వయో పరిమితిని ఎత్తి వేయాలి

సూర్యాపేట డిసెంబర్ 06 జోర్ధార్ ప్రతినిధి:



వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులకు పెట్టిన 55 ఏండ్ల వయో పరిమితిని ఎత్తి వేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

గురువారం నాడు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులతో మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులకు 55 ఏండ్ల వయస్సు వరకే హమాలీ పని చేయాలని పరిమితిని పెట్టడం అన్యాయమని వెంటనే దానిని ఎత్తి వేయాలని నెమ్మాది మార్కెట్ పాలక వర్గాన్ని డిమాండ్ చేశారు..

మార్కెట్ లో ఎగుమతి దిగుమతి చేసే హమాలీలను నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని, పిఎఫ్, ఇఎస్ఐ వర్తింప చేయాలని, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా, గుర్తింపు కార్డులు, విశ్రాంతి భవనం, మార్కెట్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా స్వీపర్లు, దబ్బా వాళ్ళకు, రవాణా చార్జీలు చెల్లించాలని, వయస్సుతో నిమిత్తం లేకుండా ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితా క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని నెమ్మాది డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షుడు లింగా నాయక్, దస్రు నాయక్, శంకర్,శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య-వసతులు కల్పించాలి

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన చైర్మన్**

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి**

ముధోల్ జోర్ధార్ ప్రతినిధి









విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం -హాస్టల్ వసతులను కల్పించాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బాసర ట్రిపుల్ ఐటి తో పాటు మండలంలోని బిద్రెల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల- మైనారిటీ గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి తో కలిసి సందర్శించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పలు సబ్జెక్ట్ లలో ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సరిగా భోధించాలని సూచించారు. ట్రిపుల్ ఐటి లోని విద్యార్థులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బాసర మండలంలోని బిద్రెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజన రుచిని చూశారు. పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి తనిఖీ చేసి ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమాలలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురలీదర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ముధోల్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు పవన్ చంద్ర, శ్రీకాంత్, బాసర మండల విద్యాధికారి జి. మైసాజి, ముధోల్ ఎంపీడీఓ శివ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యేలు**

ముధోల్ జోర్ధార్ ప్రతినిధి









ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో రామాలయ కమిటీ సభ్యులు- గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు ముగిశాయి. గత మూడు రోజుల నుండి ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను బాసర ఆలయంలోని వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి సమయాల్లో అష్ట దిగంబర్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామంలో ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పండగ వాతావరణం నెలకొంది. ముగింపు ఉత్సవాలకు ముధోల్ మాజీ ఎమ్మెల్యేలు బి నారాయణరావు పటేల్, జి. విట్టల్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రామాలయ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి తో పాటు సభ్యులు మాజీ ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రమైంది. ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు గ్రామస్తులు ఐక్యంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలను ఎలాంటి లోటుపాటు లేకుండా విజయవంతం చేశారు. గ్రామ ఆడబిడ్డలకు రామాలయ కమిటీ ఆధ్వర్యంలో కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ వైస్ చైర్మన్ సుకన్య రమేష్, సురుగుల పోశెట్టి అశోక్, రావుల పోశట్టి, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, మురళి, రావుల శ్రీనివాస్, రామాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వక పోవడంతో బిజెపి శ్రేణుల రాస్తారోకో

**ప్రభుత్వ తీరుపై మండి పడ్డ ఎమ్మెల్యే పటేల్**

ముధోల్ జోర్ధార్ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బైంసా లో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహిస్తామంటే ప్రభుత్వం, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో గురువారం బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద మొత్తంలో రాస్తారోకో చేపట్టి రహదారిపై బైఠాయించారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేదా ఇంకా నిజాం పాలన కొనిసాగుతున్నామా అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఉదయం నుండి మండలాల వారీగా బిజెపి శ్రేణులు ర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తే పోలీసులు ఫోన్ లు చేసి అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో మాట్లాడతామన్నారు. అనంతరం ప్రోగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు అధికారుల తీరుపై మండిపడ్డారు. రాస్తారోకోలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# ప్రజలకు బ్యాంకులు మెరుగైన సేవలు అందించాలి

**:జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

(నిర్మల్ జోర్ధార్ ప్రతినిధి)



ప్రజలకు బ్యాంకులో మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ వార్షిక సంస్థలకు రెండో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు,మహిళా స్వయం సహాయక సంఘాలకు,రైతులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు .ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకులో అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,ఆర్బిఐ ఎల్ బిఓ గిమతి,నాబార్డు డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఎస్పీ ప్రభాకర్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మెప్మా పిడి సుభాష్, బ్యాంకర్లు,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించాలి

**:రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

(నిర్మల్ జోర్ధార్ ప్రతినిధి)



ప్రభుత్వ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తెలిపారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు చేపట్టవలసిన చర్యలపై అధికారులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు.విద్యార్థులు మంచి విద్యను అభ్యసించేందుకు వీలుగా పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యచరణలు రూపొందించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. మెరుగైన విద్యతోపాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారులు ప్రతి మంగళ,శుక్రవారాల్లో తనిఖీ చేస్తూ విద్య, భోజనం, కల్పిస్తున్న వసతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు.

(జోర్ధార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్ )



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంకల్పం సభలో హాజరు కాగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే పెద్దపల్లి జిల్లాకు వరాల జల్లు కురిపించిన రేవంత్ రెడ్డికి చొట్ల తిరుపతి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

## శీర్షిక: మనిషిని ప్రేమించే రోజులు రావాలి

మనసు నిండిన ఆలోచనలతో
సంపాదనే పరమావధిగా
గడియ విశ్రాంతి లేక
బయటే తిరుగుతున్న తండ్రులు

ముక్కుపెచ్చలారాకముందే
ఇంటి పక్క పిల్లలెవరో తెల్వకుండా
ఎల్ కేజీల్లో తోసేసి
విజయమేదో సాధించినట్లు
దూరదర్శన్ కు దగ్గరగా చేరి
ఠీవిగా కూర్చొని వరుస సీరియళ్లతో
తీరక లేక తిండి తినని తల్లులు

అమ్మమ్మ తాతయ్యాల ముఖాలు తెలియక
ఆట,పాటల జోలికి పోకుండా
ఉషోదయాన్నే ఉరుకులపరుగులతో
బాల్య చదువులే భవిత చూపునట్లు
మూడేండ్ల పిల్లల ముద్దు ముచ్చట్లు వినకుండా
శ్వాస ఆడకుండా దుస్తుల ధరించి
ఎన్నుపూస విరిగేలా పుస్తకాల సంచి
చేతుల్లో తిండి జేబుల్లో చిప్స్ పాకెట్లతో
వాహనాల్లో కుక్కించి ఎక్కించడమే
సమాజంలో విలువనుకొని
మురిసి పోయే తల్లిదండ్రులు

అన్య భాష యందు అమిత ప్రేమకల్గి
చదువు వంతబట్టుటమోగాని
బట్టి పట్టుమని బంధించి
కన్న బిడ్డల భాద పెట్టుచు
ఒత్తులు, దీర్ఘాలు తీసేసి పలికే మాటలతో
తృప్తి చెందే ఈ కాలంలో

ప్రేమానురాగాలు లేక
బిడ్డల్ని యంత్రాలుగా తయ్యారు చేసే
సంచుల బరువుల రోజులు పోయి

కుటుంబ అనుబంధాలు అల్లుకొని
ఆప్యాయతలు పంచుకొని
శక్తిని పెంచే పిల్లల అల్లరి పరుగులు
ఆట పాటలతో ఆనందించి
పేద ధనిక భేదం లేకుండా
సాటి మనిషిని ప్రేమించే
మానవ విలువలు పెంపొందస్తూ
పిల్లాలభవితను తీర్చిదిద్దే రోజులకై
ఎదురు చూస్తున్నాము
ఇది కల గా కనిపించొచ్చు
కానీ నమ్మశక్యమే
మానవ విలువలు కోరుకుంటున్న ప్రతి మనిషి
చేయాల్సిన ప్రయత్నమిపుడు



**దుప్పటి మొగిలి**
**భూపాలపల్లి**
**8466827118**

## ఆమె!

నరకయాతన పడి
పేగుతెంచి
ప్రాణం పోసిందీ
ఆమే!

అడుసులో నాట్లేసి
తిండిగింజలు తెచ్చి
నిప్పుల్లో తానుడికి
ఆకలి తీర్చిందీ
ఆమే!

బిడ్డల్ని ప్రాణంగ ఎంచి
కడుపులో బాధల
సుడిగుండాల్ని మోసి
పెంచి పెద్ద చేసిందీ
ఆమే!

సంధ్యాసమయాన
వృద్ధాశ్రమాన
వొరిగిపోయిందీ
ఆమే..!



**-పేరూరు బాలసుబ్రమణ్యం**
**సెల్-9849224162**

## తల్లి కొడుకు ఆత్మహత్యాయత్నం.. కొడుకు మృతి

**సూర్యాపేట డిసెంబర్ 06 జోర్ధార్ ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లాలో విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. హుజూర్నగర్ మండలం లకారం గ్రామానికి చెందిన మమత అనే మహిళ, తన కొడుకు అయాన్ తో కలిసి బుధవారం బావిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు వెంటనే బావిలోకి దూకి కాపాడే ప్రయత్నం చేశారు. అయితే ఈ ఘటనలో మమత క్షేమంగా ఉండగా కొడుకు మాత్రం మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆశయాన్ని తీర్చ!సాయుధం అవుతాము!!

**ఉప్పెన 8106073661**

ఒక్క తల్లి కడుపులోన పుట్టక పోయిన
ఒక్క తండ్రి చేతిలోన పెరగక పోయిన
విప్లవాను బంధపు అన్నలం తమ్ములం
వర్గ పేగు ప్రేమల అక్కలం చెల్లెలం "ఒక్క తల్లి"

అడవి బాట పట్టినారు ఆయుధాన్ని ఎత్తినారు
సాయుధ పోరుబాటలో సాగినారు సాయుధంగా
రాజిలేని పోరు చేసి రగల్ జెండాలెత్తినారు
రాజ్యపు హింసలోన రక్తపు ముద్దలయితిర
"ఒక్క తల్లి"

అరెస్టుల వార్తలింటే అనుమానం కలుగుతుండే
ఎన్కౌంటర్ వార్త వింటే ఆందోలన పెరుగుతుండె
అడవి తల్లి గుండె నిండా మాయని గాయాలెన్నో
అమరుల త్యాగాలు స్ఫూర్తి వెల కట్టలేనివి
"ఒక్క తల్లి"

విప్లవాల బంధము మమ్ము కదిలిస్తు వున్నది
వర్గ పేగు బంధము మమ్ము వేదిస్తువున్నది
మన మార్గాలు వేరైన ఆశయం ఒక్కటేగ
ఆ ఆశయాన్ని తీర్చ సాయుధం అవుతాము
"ఒక్క తల్లి"

## హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**బిజెపి జన సభలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**



ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 1 నుండి ఐదవ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు అమలుపరచకుండా మోసం చేస్తుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు 12,000 కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, ఇంటర్మీడియట్ బాలికలకు స్కూటీలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై అసెంబ్లీలో బిజెపి ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు ఎండగడతామన్నారు. నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులే తన బలమని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవ్వరికి భయపడవద్దన్నారు. కాంగ్రెస్ సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలు చోటవున్న వివక్ష చెబుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కలవడం జరిగిందని వచ్చే బడ్జెట్లో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తామన్నారు. ముధోల్ నియోజకవర్గంలో తన ఏడాది పాలనలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేశానని, నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం మెడలు వంచి, అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 30 కోట్ల రూపాయలతో ముధోల్ నుండి పంచ గుడికి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. తన హయాంలోనే సిరాల ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిప్రి ఎత్తిపోతల పథకానికి 19 కోట్ల రూపాయల నిధులతో పాటు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గడ్డేన్న వాగు ప్రాజెక్టు ద్వారా గతంలో లేని విధంగా అదనపు గ్రామాలకు సాగునీరుస్తున్నామన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 30 డాక్టర్ల నియమించి ఐసియూ ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు ప్రోగ్రాం కమిటీ నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ చార్జి షీట్ ను చదివి వినిపించారు. మహిళలు, రైతులు, విద్యార్థులు ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని సభలో వినిపించారు.

**జనసభ విజయవంతం**

ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడుతూ చేపట్టిన జనసభ విజయవంతమైంది. మండలాల నుండి పెద్ద మొత్తంలో జనం, నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ కి చేరుకున్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడి సమ్మె రాజు, పైడిపల్లి గంగాధర్, బిజెపి ప్రోగ్రాం జిల్లా సహా కన్వీనర్ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు మహిళా నాయకులు, మండలాల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా





**(వీణవంక జోర్దార్ విలేకరి)**

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి పోలీసులు భారీగా మోహరించి కౌశిక్ రెడ్డి ని మరియు హరీష్ రావును,జగదీశ్వర్ రెడ్డి నీ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను పోలీసులు అరెస్టు చేశారని తెలియడంతో అక్రమ అరెస్టులను నిరసిస్తూ వీణవంక మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంను దహనం చేసి ధర్నా చేశారు. దీంతో పోలీసులు వారిని నివారించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,మాజీ జడ్పీటీసీ వనమాల సాధవరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ వోరెం భాన్ చందర్, మండల టౌన్ ప్రెసిడెంట్ తాల్లపెల్లి మహేష్,పలువురు మాట్లాడుతూ%ొ% తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పాలన నడుస్తుందని ఆరోపించారు.తన ఫోన్ టాపింగ్ జరుగుతుందంటూ పిటిషన్ ఇవ్వడానికి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కౌశిక్ రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా తిరిగి అతనిపైనే కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకలైన కౌశిక్ రెడ్డి, హరీష్ రావు లను అరెస్టు చేసి గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తీరును ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును పక్కకు పెట్టి ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి యాసిన్, దాసారపు కృష్ణచైతన్య,మద్రి రవి,రాజు, ఓరెం రవి, వేణు రవి,కుమరస్వామి తదితరుల పాల్గొన్నారు.